రబీకి సాగునీరు విడుదల

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

ధవళేశ్వరంలోని కాటన్ బ్యారేజీ నుంచి రబీకి సాగునీటిని సోమవారం విడుదల చేశారు. గోదావరి తూర్పు డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ మురాలశెట్టి సునీల్‌కుమార్ నీటిని విడుదల చేసి మాట్లాడారు. రబీ సాగుకు అంతరాయం లేకుండా నీటిని విడుదల చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బండారు సత్యానందరావు, ఇరిగేషన్ ఎస్ఇ కె.గోపినాథ్, ఇఇ శ్రీనివాస్, డిఇ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సర్వేకు సన్నద్ధం..

- జిల్లాలో జల వనరుల గణనకు అధికారులు కసరత్తు
- చెరువులు, కుంటలు, వ్యవసాయ బావుల లెక్కింపు
- సమగ్ర వివరాలు ఎప్పటికప్పుడు యాప్‌లో నమోదు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లాలోని చిన్న నీటి వనరుల లెక్కింపునకు అడుగులుపడుతున్నాయి. ప్రతీ ఐదేళ్లకు ఒకసారి లెక్కించాల్సిన నీటి వనరుల గణన కొన్ని సంవత్సరాలుగా నిలిచిపోయింది. ప్రస్తుతం 6వ జాతీయ జల వనరుల గణన ప్రారంభమైంది. భారత ప్రభుత్వ పరిధిలోని జలశక్తి కార్యక్రమంలో భాగంగా జల గణన చేపడుతున్నారు. మ్యానువల్ పద్ధతిలో నీటి వనరులను లెక్కపెట్టి ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లో నమోదు చేస్తారు. భారత ప్రభుత్వ పరిధిలోని జలశక్తి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఐదేళ్లకు ఒకసారి చిన్న నీటి వనరులను లెక్కించాల్సి ఉంటుంది. ఇందులో భాగంగా గొట్టపు బావులు, ఓపెన్ బావులు, చెరువులు, చిన్నపాటి కుంటలు, 2 వేల హెక్టార్లలోపు భూమికి సాగునీరు అందించే మినీ ప్రాజెక్టులను లెక్కించనున్నారు. అధికారులు వీటన్నింటి వివరాలను నమోదు చేసి ప్రభుత్వానికి అందిస్తారు. ఈ గణన ద్వారా ఏయే గ్రామంలో ఎన్ని నీటి వనరులు ఉన్నాయనే విషయంతో పాటు గ్రామాల్లో నీటి లభ్యత ఎలా ఉందనే అంశం తెలియనుంది. గణన వివరాలను కేంద్ర జలశక్తి శాఖకు అందించనున్నారు. అధికారులు అందించిన ఈ నివేదిక ఆధారంగానే కేంద్ర ప్రభుత్వం భవిష్యత్‌లో రాష్ట్ర నీటి వనరుల రంగానికి వివిధ స్కీంల కింద ఆర్థిక సహకారం అందించనుంది. చీఫ్ ప్లానింగ్ అధికారి (సీపీవో) శాఖకు చెందిన వారు కాకుండా రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులకు సైతం ఈ గణన ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ పరిపాలన అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఫీల్డ్ టెక్నీషయన్లు చిన్న నీటి వనరుల గణనను చేపట్టనున్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది నిర్వహించే నీటి వనరుల గణన వివరాలను ప్రతిరోజు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. అనంతరం వాటిని ఉన్నతాధికారులకు అందించనున్నారు. జిల్లాలో గతంలో చేపట్టిన నీటి వనరుల గణన ప్రకారం చెరువులు 826 ఉన్నాయి. అలాగే తాజా లెక్కింపు అనంతరం బోర్లు, బావులు, కుంటలు అన్ని కలిపి నీటి వనరుల లెక్కలను అధికారులు తేల్చనున్నారు. గతంతో పోలిస్తే ఈ ఐదేళ్లలో బోరుబావుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉంది. సాగునీటి రంగానికి ఉచిత విద్యుత్ సరఫరా చేయడంతో మెట్ట ప్రాంతాలలోబోరు బావుల ఆధారంగా వ్యవసాయం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ సారి బోరు బావుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.

గణన ప్రారంభమైంది

చిన్న నీటి వనరుల గణన జరుగుతుంది. దశల వారీగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నాం. తుది రిపోర్టుకు కొంత సమయం పడుతుంది. ప్రతి ఐదేళ్ల కొకసారి ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తాము. నీటి వనరుల గణన పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదిక అందిస్తాం.

- ఎల్ అప్పలకొండ, జిల్లా ప్రణాళిక అధికారి, తూర్పు గోదావరి

నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు

పెంచలయ్య హంతకులను శిక్షించాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

డ్రగ్స్‌కి వ్యతిరేకంగా పోరాడుతున్న కె.పెంచలయ్యను హత్య చేసిన డ్రగ్స్ ముఠా గూండాలను కఠినంగా శిక్షించాలని ఆర్ట్స్ కళాశాల గెట్ వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వై.భాస్కర్, ఎన్.రాజా మాట్లాడారు. పెంచలయ్య డ్రగ్స్‌కి వ్యతిరేకంగా పోరాడుతున్నాడని, ప్రజలందరినీ డ్రగ్స్‌కి వ్యతిరేకంగా చైతన్య పరచడంతో ఓర్వలేని డ్రగ్స్ ముఠా కిరాతకంగా హత్య చేశారన్నారు. నిందితులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ ముఠా అరాచకాలు ఎక్కువయ్యాయని ఆందోళన వ్యక్తంచేశారు. వీటిని అరికట్టడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. నిందితులను పట్టుకోవడానికి వెళ్లిన పోలీసులపై దాడులకు తెగబడే స్థాయికి గంజాయి బ్యాచ్ వెళ్లిందంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చన్నారు. డ్రగ్స్, గంజాయిపై ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ పోరాటం కొనసాగుతుందన్నారు. దాడులకు వెనుకాడేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు టి.రాజేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు జ్యోతి, సౌమ్య, లహరి, కార్తిక్, హేమంత్, చక్రి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

3న నల్లజర్లకు సిఎం చంద్రబాబు రాక

ప్రజాశక్తి - నల్లజర్ల

సిఎం పర్యటనా ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్, ఎంఎల్ఎ, ఎస్పి

నల్లజర్లలో ఈ నెల 3న ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటించనున్నారు. ఆ రోజు నిర్వహించే 'రైతన్న మీ కోసం' కార్యక్రమంలో సిఎం చంద్రబాబు పాల్గొనున్నారు. ఈ ఏర్పాట్లను ఎంఎల్ఎ మద్దిపాటి వెంకటరాజుతో కలిసి ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పేందుర్తి వెంకటేష్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో పర్యటనను విజయవంతం చేయాలన్నారు. ప్రోటొకాల్, భద్రత, ప్రజా రవాణా నియంత్రణ, హెలిప్యాడ్, స్టాల్స్, రైతుల సమావేశం, ముఖాముఖి ప్రతి అంశంపై క్షేత్రస్థాయిలో సమగ్ర ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులతో సిఎం ముఖాముఖి సమావేశం జరుగనున్నందున, కార్యక్రమం నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి స్థాయిలో చేయాలన్నారు. వారి వెంట జెసి వై.మేఘస్వరూప్, అదనపు ఎస్పి మురళీకృష్ణ, సిఎం కార్యాలయ అధికారి దానిష్, ఆర్‌డిఒ రాణిసుస్మిత, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు, ఇతర జిల్లా అధికారులు ఎన్.మల్లికార్జునరావు, నిర్మలాకుమారి, కె.వెంకటేశ్వరరావు, కె.లక్ష్మీనారాయణ, ఎస్‌బివి.రెడ్డి, వి.శాంతామణి తదితరులు పాల్గొన్నారు.

యుహెచ్‌సిల్లో మెరుగైన వైద్య సేవలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం సిటీ

అర్బన్ హెల్త్ సెంటర్ల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని రాజమహేంద్రవరం సిటీ ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాసరావు స్పష్టం చేశారు. రాజమహేంద్రవరంలోని 8 యుహెసిల ఛైర్మన్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుహెచ్‌సిల పరిధిలో సమస్యలపై ఆరా తీశారు. వైద్యం కోసం వస్తున్న వారి నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు యుహెసిలను తనిఖీ చేస్తూ కాలం చెల్లిన మందుల వినియోగంపై దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశంలో యుహెసి ఛైర్మన్లు చెల్లుబోయిన సూర్యనారాయణమూర్తి, చొప్పెర్ల భద్రరావు, బుడ్డిగ గోపాలకృష్ణ, రాయుడు గణేష్, బి.చిన్ని, ఎ.వెంకటశ్రీనివాసరావు, శైలేంధర్‌కుమర్ జైన్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, హెచ్ఐవి సోకిన వారు భయపడాల్సిన అవసరం లేదన్నారు. వైద్యుల సూచనల ప్రకారం మందులు క్రమం తప్పకుండా తీసుకుంటే ఆరోగ్యంగా జీవించవచ్చని తెలిపారు. డిఎల్ఎటిఒ డాక్టర్ ఎన్.వసుంధర మాట్లాడుతూ హెచ్ఐవి సంబంధిత పరీక్షలు, చికిత్స, మందులు పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ప్రిన్సిపల్ రామచంద్ర, క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ ఆదిలింగం తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాల పంపిణీ

ప్రజాశక్తి - నిడదవోలు రూరల్

రోటరీ క్లబ్ నిడదవోలు మిడ్ టౌన్ అధ్యక్షులు గుబ్బల సత్యప్రసాద్ ఆధ్వర్యంలో క్లబ్ సీనియర్ సభ్యులు ఇంజే శేఖర్, ఝాన్సీ రాణి దంపతుల సహకారంతో తిమ్మరాజు పాలెం హృదయాలయం యాజమాన్యానికి నిత్యావసర సరుకులు, పప్పులు, బియ్యం, మసాలాలు, నూనెలు తదితర నిత్యావసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ ఆనందం మురళీకృష్ణ, కె.నాగులు, పి.ఫణిసింహ, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

ప్రజాశక్తి - నిడదవోలు

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని ఆంధ్రప్రదేశ్ ప్రగతిశీల భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఈమని గ్రీష్మ కుమార్ మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరించి కార్మికులకు సంక్షేమ పథకాలను అమలు చేయాలన్నారు. ఆరేళ్లుగా పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు పామర్తి సత్యనారాయణ, రవ్వ సురేష్ కుమార్, గెడ్డం రవీంద్రబాబు, రావి వరహాల స్వామి, మల్లిడి రామిరెడ్డి , పిచ్చా సూర్య కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవి బాధితుల పట్ల వివక్ష తగదు

అవగాహనా ర్యాలీలో కలెక్టర్ కీర్తి చేకూరి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం సిటీ

హెచ్ఐవి, ఎయిడ్స్ బాధితుల పట్ల వివక్ష చూపరాదని కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం రాజమహేంద్రవరంలో ర్యాలీ నిర్వహించారు. వై.జంక్షన్ వద్ద కలెక్టర్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ ఆర్ట్స్ కళాశాల వరకు సాగింది. ఈ సందర్భంగా రెడ్ బెలూన్లు ఎగురవేశారు. అనంతరం కళాశాల సెమినార్ హాల్లో నిర్వహించిన అవగాహనా సదస్సులో మాట్లాడారు. ర్యాలీలు, అవగాహనా సదస్సులు, సమావేశాలు, ర్యాలీల ద్వారా ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించొచ్చన్నారు. జిల్లాలో హెచ్ఐవి నిర్ధారణ పరీక్షలను పెంచామన్నారు. తొలి దశలోనే గుర్తిస్తే తగిన వైద్యం తీసుకుంటూ సాధారణ జీవితం గడిపే వీలుంటుందన్నారు. స్వచ్ఛందంగా హెచ్ఐవి నిర్ధారణా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. గర్భిణుల నుంచి శిశువుకు వ్యాధి సోకకుండా నిరోధించడంలో గణనీయమైన పురోగతి సాధించామన్నారు. పాజిటివ్ శిశువుల సంఖ్య గణనీయంగా తగ్గుముఖం పట్టిందన్నారు. జిల్లా న్యాయ సేవాధికారిక సంస్థ కార్యదర్శి ఎన్.శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా యంత్రాంగం తరుపున అవగహన సదస్సులు, ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. పిల్లలో నేర ప్రవృత్తిని తల్లిదండ్రులు ముందుగానే గుర్తించి వారిని సరైన దారిలో నడిపించాలని సూచించారు. జువెనైల్ హోమ్‌లో సింగిల్ పేరెంటు చిల్డ్రన్స్ ఎక్కువగా ఉండటం ఆందోళన కలిగిస్తుందన్నారు. పిల్లలకు గుడ్ టచ్-బ్యాడ్ టచ్‌లపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ కె.వెంకటేశ్వరావు, జిల్లా లెప్రసీ అధికారి, డిఎల్ఎటిఒ డాక్టర్ ఎన్.వసుందర, దిశ సంస్థ క్లస్టర్ మేనేజర్ ఆదిలింగం, ప్రిన్సిపల్ రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ కీర్తి చేకూరి తదితరులు

కడియం : అంతర్జాతీయ ఎయిడ్స్ నియంత్రణ రోజును పురస్కరించుకొని సోమవారం కడియంలో ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి.రత్నమాధురి ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. ఎయిడ్స్ రహిత సమాజానికి కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

కొవ్వూరు : హెచ్ఐవి అనేది రోగనిరోధక వ్యవస్థపై దాడి చేసే వైరస్‌ని, ఈ సమయంలో చికిత్స తీసుకోకుండే ఎయిడ్స్‌కు దారితీస్తుం దని ఎబిఎన్ అండ్ పిఆర్ఆర్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ వై.రమేష్ అన్నారు. సోమవారం కొవ్వూరు కళాశాలలో ఎయిడ్స్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సరైన వైద్య సంరక్షణతో హెచ్ఐవిని నియంత్రించొచ్చన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వై.రవీంద్ర, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెరవలి : అజ్జరంలో మూడు అంగన్‌వాడీ కేంద్రాలను పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ రాజనాలప్రసాద్ పరిశీలించారు. పిల్లల ఆరోగ్య పరిస్థితి రికార్డులను పరిశీలించారు విద్యార్థుల హిమోగ్లోబిన్ శాతం నమోదు చేయాలన్నారు కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ పి. తేజశ్రీ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వమించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి భావన మధు పూర్ణచంద్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సత్యనారాయణమూర్తిని సత్కరిస్తున్న ఎంఎల్ఎ బత్తుల బలరామకృష్ణ

రాపాక పిఎసిఎస్ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

ఎంఎల్ఎ బత్తుల బలరామకృష్ణ హాజరు

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలోని రాపాక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన ఛైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాజానగరం ఎంఎల్ఎ బత్తుల బలరామకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎంఎల్ఎ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేసింది. ఛైర్మన్‌గా నాగారపు సత్యనారాయణమూర్తి, డైరెక్టర్లుగా ముత్యాల గోవిందరాజు, సింహాద్రి వీరభాస్కర్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ బత్తుల నూతన ఛైర్మన్‌కు డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలిపారు. సహకార సంఘం ద్వారా రైతులకు మరింత మెరుగైన సేవలు అందించాలన్నారు. వారిని శాలువాలతో సత్కరించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కర్యకర్తలు పాల్గొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పాలకవర్గానికి వారు అభినందనలు తెలిపారు.

నిర్ణీత సమయంలో అర్జీల పరిష్కారం : జెసి

రాజమహేంద్రవరం రూరల్ : పిజిఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని జెసి వై.మేఘస్వరూప్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన పిఆర్ఎస్‌లో ఆయన పాల్గొన్నారు. 178 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అర్జీల స్వీకరణ, పరిష్కార ప్రక్రియలో సమయపాలనకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పరిష్కారం అనంతరం ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజల అభిప్రాయం సేకరిస్తున్నారన్నారు. అధికారులు పూర్తి జవాబుదారీతనంతో వ్యవహరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ టి.సీతారామమూర్తి, ఎస్‌డిసి పి.భాగ్యవతి, డిఎస్‌సి భవ్యకిషోర్, సిపిఒ ఎల్.అప్పలకొండ, డిఎల్‌డిఒ పి.వీణాదేవి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి సైన్స్ క్యాంప్‌నకు స్నేహాంజలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

రాజమహేంద్రవరం రూరల్ హుకుంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని స్నేహాంజలి రాష్ట్ర స్థాయి సైన్స్ క్యాంప్‌నకు ఎంపికైందని హెచ్‌ఎం మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని స్నేహాంజలి, మెంటర్ ఎన్.రామతులసిని అభినందించారు. విద్యార్థుల్లో సైన్స్ ఆవిష్కరణాత్మక దృక్పథాన్ని పెంపొందించేందుకు రామతులసి చేస్తున్న కృషిని అభినందించారు. స్నేహాంజలి ఎంపిక పట్ల పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

సీనియర్ అసిస్టెంట్‌గా కిషోర్ కుమార్

ప్రజాశక్తి-గోకవరం

గోకవరం ఎంపిడిఒ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్‌గా కిషోర్‌కుమార్ నియమితులయ్యారు. ఆయన గతంలో ఇదే కార్యాలయంలో టైపిస్టుగా విధులు నిర్వహించారు. ఉద్యోగోన్నతిపై సీనియర్ అసిస్టెంట్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయని ఆయన తెలిపారు. ఇప్పటి వరకూ సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేసిన కుమార్ రాజా ఉద్యోగోన్నతిపై ఎటపాక మండలానికి బదిలీ అయ్యారు.

కార్టూ'నిజం'

జిల్లా వ్యాప్తంగా పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

జిల్లాలో ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ సజావుగా సాగుతుందని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. సోమవారం గాంధీపురం-1 సుబ్బారావుపేటలో జరుగుతున్న పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. నామాల రామయ్యమ్మ (78) ఇంటి వద్దకే వెళ్లి స్వయంగా పింఛను అందించారు. ఉదయం పదిగంటలకే 79 శాతం పూర్తయిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 2,34,520 మంది లబ్ధిదారులకు రూ.102.64 కోట్లను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. కలెక్టర్ వెంట డిఆర్‌డిఎ పీడీ ఎన్‌విఎస్.మూర్తి, ఆర్‌ఎంసి సెక్రటరీ శైలజా ఇతర అధికారులు పాల్గొన్నారు.

అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా సామాజిక పింఛన్లను పంపిణీ చేస్తున్నట్లు కమిషనర్ రాహుల్ మీనా తెలిపారు. సోమవారం ఉదయం సాయికృష్ణ థియేటర్ పరిసర ప్రాంతంలో లబ్ధిదారులకు ఆయన పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఇంటింటా పంపిణీపై ఆరా తీశారు. నగరంలో మొత్తం 28,001 పింఛనుదారులకు రూ.12.32 కోట్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఒ వినూత్న, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నిడదవోలు : నిడదవోలు పురపాలక సంఘం పరిధిలో కొత్తగా మంజూరైన వితంతువు పింఛన్లు, ఇతర సామాజిక పింఛన్లు భూపతి ఆదినారాయణ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ సైదు చంద్రశేఖర్, గోపిరెడ్డి శ్రీనివాస్, జనసేన పట్టణ అధ్యక్షులు రంగా రమేష్, బిజెపి పట్టణ అధ్యక్షులు మోర్తా ప్రమోద్ కుమార్, కూటమి నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెరవలి: మండలంలోని తీపర్రులో స్కిల్ డెవలప్‌మెంట్ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు చేతుల మీదుగా పింఛన్లను పంపిణీ చేశారు. మండలంలో 10131 పింఛన్లు గాను 9,487 పింఛన్లు పంపిణీ చేశామని ఎంపిడిఒ పద్మజ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కె.నిరంజన్, సొసైటీ కార్యదర్శి కంటిపూడి సూర్యనారాయణ, కూటమి నాయకులు అతికాల శ్రీను, పిప్పర రవికుమార్, కోలా సీతయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నిడదవోలు రూరల్ : ఉనకరమిల్లి గ్రామంలో మంత్రి కందుల దుర్గేష్ ఆదేశాల మేరకు జనసేన మండల అధ్యక్షులు పోలిరెడ్డి వెంకటరత్నం సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేశారు.

పెన్షన్ పంపిణీని పరిశీలిస్తున్న కలెక్టర్ కీర్తి చేకూరి

మునిపల్లి గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు పాల్గొన్నారు. మండల పరిషత్ ఎఒ జగన్నాథరావు, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

సీతానగరం : మండలంలో సోమవారం నిర్వహించిన పింఛన్ల పంపిణీలో ఎంఎల్ఎ బత్తుల బలరామకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జాలిమూడి, కాటవరం, రఘుదేవపురం, చిన కొండేపూడి, సీతానగరం గ్రామాల్లో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. లబ్ధిదారుల కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బొబ్బిల్లంక - ములకల్లంక మధ్య గ్రావెల్ రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎంపిడిఒ భారతి, తహశీల్దార్ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

నిట్‌తో ఇన్నోవేషన్ హబ్ ఒప్పందం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ యువత నైపుణ్యాభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుందని హబ్ నోడల్ అధికారి, జెసి వై.మేఘస్వరూప్ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో, నిట్ సంస్థతో సాంకేతిక సహకార పరిజ్ఞానం కోసం ఒక ముఖ్యమైన ఒప్పందం కుదిరిందని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సమన్వయకర్త, పరిశ్రమల అభివృద్ధి ప్రోత్సాహక అధికారి టివి.సూర్యప్రకాశ్ తెలిపారు. ఈ ఒప్పందంతో జిల్లాలోని యువతకు, ముఖ్యంగా నూతన స్టార్టప్‌లకు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, మార్గదర్శకత మెంటార్‌షిప్ అందించే అవకాశం లభించనుంది. నిట్ నిపుణుల సహకారం ద్వారా నైపుణ్యాభివద్ధి బలోపేతం అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఇవి జిల్లాలో ఇన్నోవేషన్ "ఇకో - సిస్టమ్" ను మరింతగా ప్రోత్సహించే విశేషమైన ముందడుగు అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నేషనల్ నిట్ డైరెక్టర్ ఎన్‌వి.రమణారావు, డీన్ ప్రొఫెసర్ జి.రవికిరణ్ శాస్త్రి, పాల్గొన్నారు.

'కడలి' సేవలు మరువలేనివి : ఎస్‌పి

ప్రజాశక్తి రాజమహేంద్రవరం సిటీ



కడలి దంపతులను సత్కరిస్తున్న ఎస్‌పి

జిల్లా పోలీసు శాఖలో సుదీర్ఘ కాలం పాటు పని చేసి ఉద్యోగ విరమణ పొందిన కడలి నీల భద్రరావు సేవలు మరువలేనివని ఎస్‌పి నరసింహా కిషోర్ కొనియాడారు. ఈ సందర్భంగా ఎస్‌పి ఆయనను ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. విశ్రాంతి సమయంలో ఆయన పూర్తి ఆరోగ్యంతో కుటుంబ సభ్యులతో గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఎస్ఇ ఎన్‌బిఎం.మురళీకృష్ణ, ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు,సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన పొగాకు వేలం

ప్రజాశక్తి-గోపాలపురం

గోపాలపురం పొగాకు బోర్డులో పొగాకు కొనుగోళ్ల ప్రక్రియ ముగిసిందని ఈ ఏడాది రూ.446.93 కోట్లు విలువ చేసే 15.06 మిలియన్ కేజీలు పొగాకు అమ్మకాలు జరిగాయని వేలం నిర్వహణ అధికారి రామ్‌మీనా తెలిపారు. సోమవారం పొగాకు కొనుగోళ్ళ ప్రక్రియ ముగిసిన సందర్భంగా బోర్డులో రైతులతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. బోర్డు ఆప్షన్ సూపరిం టెండెంట్ కేవల్ మీనా మాట్లాడారు. గోపాలపురం పరిధిలో సుమారు 2,246 మంది రైతులు ఉండగా 2,748 బేరన్లు రిజిస్ట్రేషన్ జరిగాయన్నారు. 3,847 హెక్టార్ల విస్తీర్ణంలో పంటకు అనుమతి ఇవ్వగా 4,810 హెక్టార్ల విస్తీర్ణంలో పంట పండించారన్నారు. ఈ ఏడాది పొగాకు పంట కొనుగోలుకు 11.33 మిలియన్ కేజీలు అనుమతులు ఇవ్వగా 15.06 మిలియన్ కేజీలు కొనుగోలు జరిపినట్లు తెలిపారు. గోపాలపురం బోర్డు పరిధిలోని అదనంగా పండించిన 3.73 మిలియన్ కేజీలకు ఒక కేజీకు ఒక రూపాయి పెనాల్టీతోపాటు 3 శాతం వరకు సర్వీస్ ఛార్జ్ విధించామనానరు. ఈ ఏడాది పొగాకు కొనుగోళ్లకు కంపెనీలు 46 వరకు రాగా అందులో కేవలం 11 నుండి 15 కంపెనీలు మాత్రమే కొనుగోలు చేశాయన్నారు. నాణ్యమైన ఒక కేజీ పొగాకుకు రూ.280 ధర లభించగా ముగింపులో నాణ్యమైన పొగాకు అత్యధికంగా రికార్డు స్థాయిలో రూ.455 లభించిందన్నారు. లో గ్రేడ్ పొగాకుకు ప్రారంభంలో రూ160 ధర లభించగా ముగింపులో రూ.49 ధర పలికిందన్నారు దీంతో రైతులు తీవ్ర నిరాశ చెందారు. అదేవిధంగా చూర ప్రారంభంలో రూ.167 అత్యధిక ధర లభించగా ముగింపు ధర రూ.20కి పడిపోయిందన్నారు. అధికారులు సూచించిన దానికంటే పొగాకు ఉత్పత్తి అధికంగా పండించడంతో పాటు పొగాకు ధరలు హెచ్చుతగ్గులు ఉండడంతో అధిక ధర కోసం రైతులు పొగాకు అమ్మకాలు ఆలస్యంగా జరిగిందని కారణమని తెలిపారు. రైతుల వద్ద ఉన్న లోగ్రేడ్ పొగాకు పూర్తిస్థాయిలో కొనుగోలు జరపకుండానే బోర్డు మూసేసినట్లు రైతులు తెలిపారు. లో గ్రేడ్ బేళ్లు 15వేల వరకు కొనుగోళ్లు జరపలేదని రైతుల వద్ద ఇంకా బేళ్లు ఉన్నట్లు తెలిపారు. దీంతో రైతులు తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైతులు ఆవేదన చెందారు. అనంతరం వేలం నిర్వహణ అధికారి, బోర్డు అధికారులు పొగాకు పంటలో నియంత్రణ పాటించాలని బోర్డు సూచనలకు మేరకు మాత్రమే పరిమితంగా పంట ఉత్పత్తి చేసే గిట్టుబాటు ధర పొందారని తెలిపారు. పొగాకు కొనుగోలు ప్రక్రియ ముగింపు కావడంతో పొగాకు వేలం నిర్వహణ అధికారి రామ్ మీనాను, ఎస్జిఇ టి.రామ్మోహన్ సూరిని రైతులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో బోర్డు రైతు సంఘం అధ్యక్షులు ఇల్లూరి రాంబాబు, నందమూరి సత్యనారాయణ, పిన్నమనేని మధుమోహన్, ఎంపిపి ఉండవల్లి సత్యనారాయణ, గద్దె శేషగిరిరావు, పరిమి జగదీష్, ప్రత్తిపాటి సత్యనారాయణ, దుగ్గిరాల రాంబాబు, ముల్లంగి శ్రీనివాస్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

వేలం కేంద్రం అధికారులను సత్కరిస్తున్న పొగాకు రైతులు

నేరాలు ఘోరాలు

ఏలేరు పంట కాలువలో మృతదేహం

ప్రజాశక్తి - జగ్గంపేట

కిర్లంపూడి మండలం వేలంక ఏలేరు పంట కాలువలో సోమవారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ తెలిపారు. అతని వయస్సు 35 నుంచి 40 ఏళ్ళ ఉంటుందని,నీలం కలర్ షార్ట్ నిక్కరు ధరించినది తెలిపారు. అతడి ఆచూకీ ఎవరికైనా తెలిస్తే 9440796529, 8440904834, 9440796508 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని జొన్నాడ గౌతమి గోదావరి నది మధ్యలో సోమవారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. ఎస్ఐ జి.నరేష్ తెలిపిన వివరాలు ప్రకారం..సుమారు 50 నుంచి 60 ఏళ్ల మధ్య లోపు వయసు గల వ్యక్తి గోదావరి నదిలోని ఇసుకలో మృతి చెందివున్నట్లు స్థానికుల ద్వారా సమాచారం అందిందన్నారు. దీంతో సిబ్బందితో కలిసి మృతదేహాన్ని బయటకు తీశామన్నారు. మృతుడు తెల్ల బనియన్, నల్ల ప్యాంటు ధరించినట్లు తెలిపారు. మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మండపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గండేపల్లి

తాపీ పనులు చేసుకుని జీవించే కె.సూరంపాలెం గ్రామానికి చెందిన వాసంశెట్టి శివ సూర్యనారాయణ (24) సోమవారం విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. పి.నాయకంపల్లిలో ఒక డాబాపై పిట్టగోడ కట్టేందుకు ఐరన్ ఊచలను మేడ పైకి తెచ్చే క్రమంలో ప్రమాదవశాత్తు ఇంటిపై ఉన్న 11 కెవి విద్యుత్ వైరు ఊచలకు తగిలి విద్యుత్ షాక్‌కు గురై చనిపోయినట్టు మృతుడు మేనమామ సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ శివ నాగబాబు తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్ల దొంగలు అరెస్ట్

ప్రజాశక్తి- రాజానగరం

రాజానగరం పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాన్స్ ఫార్మర్లు, విద్యుత్ తీగలు దొంగతనాలకు పాల్పడుతున్న ఐదుగురిని పోలీసులు అరెస్టు చేశారు. సోమవారం వారిని కోర్టుకు తరలించారు. దీనిపై ఎస్ఐ జివివి సత్యనారాయణ తెలిపిన వివరాల మేరకు మండలంలో కానవరం శివారు కొప్పిశెట్టి వీరబాబు పామాయిల్ తోటలో విద్యుత్ ట్రాన్సఫర్ చోరీకి గురైంది. ఈ మేరకు వీరబాబు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి పోలీసులు విచారణ చేపట్టారు. కొంతమూరు చెందిన షేక్ అక్బర్, పొడుగు వంశీ, బిక్కవోలు శివకుమార్, షేక్ మైనుదీన్, మాసిగిరి దుర్గయ్య నిందితులుగా గుర్తించారు. వారిని అరెస్టు చేశారు. వీరి నుంచి ట్రాన్స్‌ఫార్మర్‌లోని 35 కేజీల కాపర్ వైరును స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు రెండు లక్షలు ఉందని ఎస్ఐ తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించామన్నారు.

గోశాలకు రూ.25 వేల విరాళం

ప్రజాశక్తి-కడియం

గోశాలల సంరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని టివిసి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తాడాల విష్ణు చక్రవర్తి అన్నారు. కడియం శ్రీ భ్రమరాంబా సమేత మల్లేశ్వరస్వామి ఆలయంలో గల గోసాల నిర్వహణ నిమిత్తం సోమవారం చక్రవర్తి, రాజరాజేశ్వరి దంపతులు రూ.25వేల విరాళం అందించారు. బాధ్యత సేవా సంస్థ అధ్యక్షులు గిరజాల బాబు చేతుల మీదుగా, గోవుల పోషణ నిమిత్తం విరాళాన్ని అందించినట్లు తాడాల చక్రవర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో అయితిరెడ్డి అయ్యప్ప, జి.చక్రవర్తి, పున్నమి రాజు వీర్రాజు, కె.సత్యనారాయణ, మర్రి చంద్రరావు, పి.గోవిందు, పి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పిఎంఎవై దరఖాస్తు గడువు పెంపు

ప్రజాశక్తి - పెరవలి

మండలంలో కొత్తగా ఇంటి నిర్మాణం చేపట్టే లబ్ధిదారుల నమోదు కోసం దరఖాస్తు గడువును మరో రెండు వారాల పాటు పెంచారని గృహనిర్మాణ శాఖ డిఇఇ డిఎస్.చాంబర్లీన్ తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస యోజన పథకంలో సొంత స్థలం, లేఔట్స్ పట్టాలు కలిగిన లబ్ధిదారులు ఇంటి నిర్మాణం చేపట్టాలనుకున్న వారికి ఈనెల 14వరకూ పిఎంఎవై యాప్‌లో నమోదు చేసుకోవాలన్నారు. లబ్ధిదారులు సమీప గ్రామ సచివాలయం, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, మండల హౌసింగ్ కార్యాలయాల్లో సంప్రదించాలన్నారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నవారికి ప్రభుత్వం నూతన ఇల్లు మంజూరు చేస్తుందన్నారు

దాత ప్రసాద్‌తో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

పాఠశాలకు కుర్చీల బహూకరణ

ప్రజాశక్తి- పెరవలి

పెరవలి మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల నెంబర్-1లో విద్య అభ్యసించిన పూర్వపు విద్యార్థి కంతేటి ప్రసాద్ పాఠశాలకు రూ.4వేల విలువ చేసే ఆరు ప్లాస్టిక్ కుర్చీలను సోమవరం హెచ్‌ఎం ఈమని శ్రీనివాస చక్రవర్తికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య నేర్పిన పాఠశాలకు తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రేణుక, రాధిక, శ్రీనివాసకుమార్, రాజేష్ విద్యార్థులు పాల్గొన్నారు

హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-గోకవరం

గోకవరం ఎస్‌టి పోస్టు మెట్రిక్ బాలురు, బాలికల హాస్టల్ విద్యార్థులు 180 మందికి బ్లడ్ గ్రూపింప్ పరీక్షలను సోమవారం నిర్వహించారు. ల్యాబ్ టెక్నీషియన్ ఝాన్సీ రాణి ఆధ్వర్యంలో ఈ పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్లు శంభుడు, సూర్యం, వైద్య సిబ్బంది కరుణాకర్, సాత్విక్, రవి, పవన్, రమణ తదితరులు పాల్గొన్నారు.

విద్యా రంగం అభివృద్ధికి పెద్దపీట

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని రాజమహేంద్రవరం రూరల్ ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. స్థానిక సాటిలైట్ సిటీ ఉన్నత పాఠశాలలో సోమవారం నూతనంగా నిర్మించిన ఆరు తరగతి గదుల ప్రారంభం, ల్యాబుల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. హెచ్‌ఎం ప్రశాంతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగం అభివృద్ధికి విశేష కృషి చేస్తోందన్నారు. ప్రహరీ, మరుగుదొడ్ల నిర్మాణాలకు నిధుల మంజూరుకు ప్రతిపాదనలు చేయాలని అధికారులను ఆదేశించారు. పిడిఎఫ్ ఎంఎల్‌సి గోపిమూర్తి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి కృషి చేయడం హర్షణీయమన్నారు. ఎపిసి సుభాషిణి మాట్లాడుతూ ఇది ఎంఎల్ఎ దత్తత పాఠశాల అన్నారు. పాఠశాల అభివృద్ధికి నిధులు సమకూరుస్తామన్నారు. గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ నారాయణగౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. హెచ్‌ఎం ప్రశాంతి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ఎంఎల్ఎ సహకారం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎంసి చైర్మన్ గెద్దాడ కృష్ణ, వైస్ చైర్మన్ ఎలుగుబంటి దుర్గారావు, మజ్జి పద్మావతి, ఎపిసి సుభాషిణి, ఎంపిడిఒ సునీల్ ఆర్మ్‌స్ట్రాంగ్, ఎంఇఒ తులసి దాస్ పాల్గొన్నారు.

తరగతి గదులను ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ గోరంట్ల, ఎంఎల్‌సి గోపిమూర్తి

కూటమి సర్కారుతోనే గ్రామాభివృద్ధి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - తాళ్లపూడి

కూటమి ప్రభుత్వం ద్వారానే గ్రామాభివృద్ధి సాధ్యమని కొవ్వూరు ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని మలకపల్లిలో రూ.20 లక్షలతో నిర్మించనున్న సిసి డ్రెయిన్, పెద్దేవంలో రూ.36లక్షలతో నిర్మించే సిసి డ్రెయినేజీ నిర్మాణ పనులకు ఆయన సోమవారం శంకుస్థాపన చేశారు. అలాగే నాలుగు కుటుంబాలకు మంజూరైన రూ.2,66,700 విలువ చేసే సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన అందించారు. ఆయన మాట్లాడుతూ అనుమతులు, నిధులు మంజూరు కాకుండా ఇటీవల పెద్దేవం గ్రామంలో డ్రెయినేజీ కోసం రోడ్లు తవ్వి పనులు నిలిపేశారని కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత శాఖ అధికారులను పిలిచి మాట్లాడారు. ఎంపిపి సమక్షంలో తీర్మానం చేసిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మలకపల్లి సర్పంచ్ రాపాక రాజేశ్వరి, ఎంపిపి జొన్నకూటి పోసిరాజు, ద్విసభ్య కమిటీ నాయకులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంఠమని రామకృష్ణ, ఎఎంసి చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, వైస్ చైర్ పర్సన్ రేఖపల్లి మంగమణి, కూటమి నాయకులు, ఎంపిడిఒ వేణుగోపాల్ రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ సూర్జహన్, ఎపిఒ రమాదేవి, కార్యదర్శి కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

వినతుల పరిష్కారంపై శ్రద్ధ అవసరం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

పిజిఆర్ఎస్‌లో ప్రజల నుంచి వచ్చిన వినతుల పరిష్కారంపై శ్రద్ధ పెట్టాలని కమిషనర్ రాహుల్‌మీనా అన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను సోమవారం నిర్వహించారు. మొత్తం 23 అర్జీలు వచ్చాయి. వీటిలో ఇంజినీరింగ్‌కి సంబంధించి 4, రెవెన్యూకి సంబంధించి 5, టౌన్ ప్లానింగ్‌కి సంబంధించి 4, పబ్లిక్ హెల్త్‌కి సంబంధించి 2, వార్డు సచివాలయాలకు సంబంధించి 6, పోలీస్ శాఖకు సంబంధించి ఒకటి., పంచాయతీ శాఖకు సంబంధించి ఒకటి ఉన్నాయి. ఫిర్యాదుదారుల సమస్యలపై అధికారులు బాధ్యతాయుతంగా, సానుకూలంగా స్పందించాలని ఈ సందర్భంగా కమిషనర్ ఆదేశించారు. సమస్య పరిష్కారం అవుతుందని ఎంతో ఆశతో వస్తున్న వారిలో నమ్మకాన్ని నిలబెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకట రమణ, సెక్రటరీ జి.శైలజవల్లీ, ఇన్‌ఛార్జి ఎస్ఇ రీటా, ఎంహెచ్ఒ వినూత్న, డిప్యూటీ సిటీ ప్లానర్ నాయుడు, మేనేజర్ ఎమ్‌డి అబ్దుల్ మలిక్, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు..

అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్ రాహుల్ మీనా

సొసైటీ అభివృద్ధే ధ్యేయం

సొంగవరం సొసైటీ అధ్యక్షులు పెన్మత్స చందు

ప్రజాశక్తి - నిడదవోలు రూరల్

సింగవరం సొసైటీ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నామని సొసైటీ అధ్యక్షులు పెన్మత్స చందు అన్నారు. మహాజన సభ సోమవారం స్థానిక సొసైటీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు చందు మాట్లాడారు. 102 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన సొసైటీని 2018 నుంచి మరింత అభివృద్ధి చేశానని తెలిపారు. రైతులకు ఎరువులతో పాటు రుణ సౌకర్యం, రాయితీలు అందిందించామన్నారు. వీటిని రైతులు ఎంతగానో సద్వినియోగం చేసుకుని వ్యవసాయ సాగులో ముందుకు సాగుతున్నారన్నారు. ప్రతి రైతూ ఇకెవైసి చేయించుకుని రాయితీ యూరియాను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కె.శివరామకృష్ణ, సభ్యులు కట్ట కృష్ణ, ఎస్.దురా ప్రసాద్, చల్నాటి చిరంజీవి, రైతులు హాజరయ్యారు.

మహాజన సభలో మాట్లాడుతున్న అధ్యక్షులు చందు

రగ్బీలో మహాలక్ష్మికి గోల్డ్ మెడల్

ప్రజాశక్తి - రామచంద్రపురం

నెల్లూరు జిల్లా పొదలకూరులో జరిగిన స్కూల్ గేమ్స్ రగ్బీ అండర్ 17 బాలికల రాష్ట్ర స్థాయి పోటీలో ద్రాక్షారామ జడ్‌పి ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి టేకుముడి మహాలక్ష్మి గోల్డ్ మెడల్ సాధించింది. ఈ సందర్భంగా సోమవారం జరిగిన అభినందన సభ జరిగింది. పాఠశాల హెచ్‌ఎం పేరిచర్ల శేఖర్ అధ్యక్షతన జరిగిన సభలో రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటిల్లో పాల్గొన్న ప్రేమసాయి, రాష్ట్ర స్థాయి కరాటే పోటిల్లో పాల్గొన్న సంతోష్‌ణి, స్టాండ్ బై ఎంపికైన వైష్ణవి (క్రికెట్), నవ్యరత్నంలను అభినందించారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించడం వలన భవిష్యత్‌లో మంచి ఉద్యోగం లభిస్తుందని ఖాజా మొహిద్దీన్ అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చక్కని శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు ఆని శ్రీనివాస్, ఉమా, క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణమూర్తి, ఖాజా, రత్నపద్మావతి, సీతమహాలక్ష్మి, రత్నకుమారి, రమణమూర్తి, జగదీష్, భవాని, బొడ్డు సూర్యనారాయణ మూర్తి, అమ్మానాచారి, లక్ష్మినారాయణ, ఉపాసన, సునీత, శ్రీగణేష్, జనార్దన స్వామి, వీరభద్రరావు పాల్గొన్నారు.

బైరి నరేష్ అరెస్టు అప్రజాస్వామికం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

మూడ నమ్మకాల నిర్మూలన సంఘం జాతీయ అధ్యక్షుడు బైరి నరేష్ అరెస్టును పలు ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండించాయి. స్థానిక బుద్ధ పార్కు ఆవరణలో సోమవారం రాజ్యాంగ పరి రక్షణ సమితి అత్యవసర సమావేశం శరత్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన వ్యక్తి స్వేచ్ఛను హరించే విధంగా పెళ్ళికి హాజరవ్వడానికి వెళ్లిన బైరి నరేష్‌ను అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు. ప్రజాస్వామ్యంలో మళ్ళీ ఇటువంటి సంఘటనలు పునరావతం కాకుండ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.సుధీర్, కె.చినబాబు, టి.దుర్గబాబు, సాగర్ పాల్గొన్నారు.

కడియంలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-కడియం

కడియం రాజా వీధి, అంబేద్కర్ సెంటర్లో గ్రామీణ వైద్యులు వేదాంతం రవిప్రసాద్ ఆధ్వర్యంలో రామకృష్ణ మెడికల్ షాప్ వద్ద సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ స్రవంతికుమార్, డాక్టర్ అనిల్‌కుమార్ వైద్య సేవలు అందించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ స్రవంతికుమార్ మాట్లాడుతూ వైద్య శిబిరానికి సహకరించిన వైద్యులు, రామకృష్ణ మెడికల్ షాపు వారికి ధన్యవాదాలు తెలిపారు.

బిఎల్‌ఒలకు గుర్తింపు కార్డుల పంపిణీ

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలో బూత్ లెవల్ ఆఫీసర్లకు గుర్తింపు కార్డులను సోమవారం పంపిణీ చేశారు. తహశీల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని ఎన్నికల విధులు నిర్వహించే బిఎల్‌ఒలకు అధికారికి గుర్తింపు కోసం వీటిని ప్రభుత్వం అందిస్తుందన్నారు. గుర్తింపుకార్డుల ద్వారా బిఎల్‌ఒలు బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించడానికి మరింత స్పష్టత, అధికారికత లభించినట్లయ్యిందన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

ప్రజాశక్తి-పెరవలి

మండలం పెరవలి సబ్ స్టేషన్ 33/11 కెవి పరిధిలోగల తీపర్రు 11 కెవి ఫీడర్లపై ఆర్‌డిఎస్ పనుల్లో భాగంగా విద్యుత్ నిలుపుదల చేస్తున్నట్టు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎన్.నారాయణ అప్పారావు తెలిపారు. మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటల వరకు తీపర్రు ,వెంకటరాయపురం, సీతారాంపురం, కాకరపర్రు, అజ్జరం గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. వ్యవసాయ విద్యుత్ ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు 11.00 గంటల నుండి సాయంత్రం5 గంటల వరకు విద్యుత్ ఇవ్వబడును . పెరవలి 11 కెవి ఫీడర్ ఆర్డీఎస్ పనుల్లో భాగంగా ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు విద్యుత్ నిలిపేస్తామన్నారు.

అంబేద్కర్ సర్కిల్‌గా నోటిఫై చేయాలని వినతి

ప్రజాశక్తి - నిడదవోలు

పట్టణంలో చర్చ్ పేట సంత మార్కెట్ మధ్య ఉన్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహం చుట్టూ ఉన్న ప్రాంతాన్ని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సర్కిల్‌గా నోటిఫై చేయాలని, 8వ సచివాలయం పక్కన ఉన్న ఖాళీ స్థలంలో అంబేద్కర్ స్టడీ సెంటర్ నిర్మాణం చేయడం కోసం నోటిఫై చేసి గెజిట్‌లో పబ్లిష్ చేయాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణికి జువ్వల రాంబాబు నేతృత్వంలో వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రాంబాబు పెద్దలు, కెవిపిఎస్ దళిత ప్రజా సంఘాలు విజ్ఞప్తి మేరకు మంత్రి కందుల దుర్గేష్ కు వినతి పత్రాన్ని అందించామన్నారు. ఈ మేరకు డైమండ్ జూబ్లీ ఉత్సవాలు ముగింపు సందర్భంగా అంబేద్కర్ సర్కిల్ స్టడీ సెంటర్ ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో జువ్వల బి.రాజేశ్వరరావు, గ్రీష్మ కుమార్, గెడ్డం రవీంద్ర బాబు, అంబటి పుల్లారావు, టీ ముత్యాల రావు, యు.ప్రభాకర్, ఎం.రాజేష్, వి.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుల పరిష్కారంపై శ్రద్ధ చూపండి

ప్రజాశక్తి - కొవ్వూరు

పిజిఆర్ఎస్ ద్వారా అందిన ఫిర్యాదులు సత్వరం పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆర్‌డిఒ రాణి సుస్మిత అధికారులకు సూచించారు. సోమవారం ఆర్‌డిఒ కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో ఆమె పాల్గొని అర్జీలు స్వీకరించారు. మొత్తం ఏడు అర్జీలు అందినట్లు ఆమె తెలిపారు. ప్రభుత్వ భూమి ఆక్రమణలు తొలగించాలని కొవ్వూరుకు చెందిన దండి మార్తమ్మ, రేషన్ కార్డులో తన కుమార్తె పేరు సరిచేయాలని వేల్పూరి ధనలక్ష్మి, పంచాయతీ రోడ్డు ఆక్రమణపై పురుషోత్తపల్లికి చెందిన కొండేపాటి గంగరాజు తదితరులు అర్జీలు ఇచ్చారనానరు. వీటిని పరిశీలించి పరిష్కారాలు చూపాలని అధికారులను ఆదేశించారు.

ఐఎస్ఎన్.మూర్తికి సత్కారం

ప్రజాశక్తి - పెరవలి

ఖండవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ పొందని యినగడప సత్యనారాయణ మూర్తి(ఐఎస్ఎన్.మూర్తి)ని ఎంఎల్‌సి బొర్రా గోపిమూర్తి సత్కరించారు. ఆయన ఉద్యోగ విరమణ సభ సోమవారం పాఠశాల ప్రాంగణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంఎల్‌సి హాజరై మాట్లాడారు. విద్యాశాఖలో ప్రస్తుతం అమలు చేస్తున్న కొన్ని విధానాలపై అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం సరఫరా చేసిన అసెస్మెంట్ బుక్స్‌లో పరీక్షలు నిర్వహణ అశాస్త్రీయంగా ఉన్నాయన్నారు. ఈ విధానాన్ని మార్చాలని కోరారు. సీనియర్ ఉపాధ్యాయులు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. 34 ఏళ్లపాటు విద్యాబోధనలో విశేష సేవలు అందించిన సత్యనారాయణ మూర్తిని అభినందించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వి.వెంకటరమణ, రాష్ట్ర కౌన్సిలర్ పి.వెంకటరాముడు, యుటిఎఫ్ పశ్చిమ గోదావరి జిల్లా ఆడిట్ సభ్యులు రాజేష్, మండల ప్రధాన కార్యదర్శి తారా కృష్ణ, మండల అధ్యక్షులు పి.నరేంద్రబాబు, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మూర్తి దంపతులను సత్కరిస్తున్న ఎంఎల్‌సి గోపిమూర్తి

పేరు మార్పు

పెద్దాపురం మండలం కట్టమూరు గ్రామానికి చెందిన పళ్ళ పద్మారావు తెలియజేయునది ఏమనగా మా కుమార్తె పేరు ఆధార్‌కార్డులో పళ్ళ పావని అని పొరపాటుగా నమోదయింది కాని అసలు పేరు **పళ్ళ దివ్యవాణిగా** గమనించ వలసిందిగా కోరుచున్నాను.

పళ్ళ పద్మారావు
డోర్‌నెం.4-16, దబ్బల దిబ్బ వీధి,
కట్టమూరు, పెద్దాపురం మండలం

డాక్యుమెంటు పడిపోయినది

రేకాడి రామచంద్రరావు S/o అర్జునరావు D.no. 9-4, ఓడలరేవు, అల్లవరం మండలం,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా **ది.18-01-2025**వ తేదీన తనఖా దస్తావేజు వ్రాయించి రిజిస్టర్ చేసి నాకు ఇచ్చినారు. అందుకు సంబంధించిన అల్లవరం SRO లో రిజిస్టర్ కాబడిన ఒరిజినల్ పారీఖత్తు దస్తావేజు **నెం.591/2021ను** కూడా ఇచ్చినారు.సదరు తనఖా దస్తావేజునకు **ది.24-11-2025**వ తేదీన సవరణ దస్తావేజు వ్రాయించుకొని రిజిస్టర్ చేయించుకుని అల్లవరం నుండి తుమ్మలపల్లి మా ఇంటికి వెళ్లి చూసుకొనగా సవరణ దస్తావేజు నిమిత్తం బయటకు తెచ్చిన ఒరిజినల్ పారీఖత్తు దస్తావేజు మార్గమధ్యలో జారి పడిపోయినది. ఎంత వెతికినా దొరకలేదు. దొరికిన వారు ఈ అడ్రస్ కు అందజేయగలరు.

కంచే రోహిత్
S/o.లక్ష్మీ ప్రసాద్, తుమ్మలపల్లి గ్రామం.
అల్లవరం మండలం పిన్ కోడ్:533217
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా,
సెల్:9573019361

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టు రాజమహేంద్రవరం

E.P.No.57/2024 in O.S.No.123/2017

Between:-
Sabbella Tulasidas Reddy
Sabbella Murali Krishna
Karri Rama Chandra Redy ...DHRS
And
Allada Mallikharjun S/o. Bhavani Prasad, Hindu, Aged 57years, D.No.2-58-1228, Real Estate Business, AVR Vihar, Plot No.505, Sambhu Nagar, Rajamahendravaram. ...JDR

పై నంబరు E.P లో JDR అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది.12-12-2025**సం॥రం తేదీ ఉదయం **10.30ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరు అయ్యి సదరు పై E.P లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు E.P ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టువారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
M.ధర్మారెడ్డి
అడ్వకేట్, కాకినాడ
రాజమండ్రి **P.R.J.కృష్ణ**
1-12-2025 అడ్వకేట్, రాజమండ్రి

నోటీసు
మహారాజశ్రీ తూర్పుగోదావరి జిల్లా,అనపర్తి జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
E.P.No.10/2023
O.S.No.161/2021

Between:-
వెలగల వెంకట రామకృష్ణారెడ్డి
...డిక్రిహోల్డర్(DHR)/ వాది
మరియు
పంపన శివ కుమార్
...జడ్జిమెంట్ డెబ్టార్/ప్రతివాది.

పంపన శివ కుమార్, S/o. రాము, హిందూ, వయస్సు 28 సం.రంలు, వ్యాపారం-వ్యవసాయం, డోర్ నెం. 1-131, ముస్లింల ఇంటి దగ్గర, వెదురుపాక సావరం గ్రామం, రాయవరం మండలం, డా॥బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా.
జడ్జిమెంట్ డెట్టార్ / ప్రతివాది.

పై నెంబరు సేల్ E.P. పిటీషన్ నందు శ్రీ కోర్టు వారు జారీ చేసిన ఆర్డర్ 21 రూల్ 64 సేల్ నోటీసు నందు మీకు నోటీసు ఎన్నిమార్లు పంపినను మీరు ఉద్దేశపూరకముగా తీసుకొనక కాలయాపన చేయుచుండుటచే పై కేసులో జడ్జిమెంట్ డెట్టార్ (JDr) / ప్రతివాది. అయిన మీకు ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు జారీచేసిన ఉత్తర్వులు ప్రకారం సదరు పై సేల్ EP పిటీషన్లో సేల్ నోటీసు నందు మీ హాజరు నిమిత్తము ది.19-12-2025వ తేదీనాటికి పై E.P. 10/2023 పిటీషన్ వాయిదా ఉన్నదని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. కావున పై వాయిదా తేదీ అయిన **ది.19-12-2025వ** తేదీన మీరు ఉదయం **10.30గం॥లకు** పై శ్రీకోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా మీ అడ్వకేట్ గారి ద్వారాగాని హాజరై ఏమైన అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్నట్లయిన తెలియజేసుకొనవలసి నదిగా మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియ జేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులననుసరించి)
సబ్బెళ్ళ సూరారెడ్డి
అనపర్తి
అనపర్తి, వెదురుపాక సావారం
ది.01-12-2025 సెల్.9989341249

పేపరు ప్రకటన
మహారాజశ్రీ పెద్దాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టులో పెద్దాపురం
I.P.No.10/2025

Between:-
త్రహాది సురేష్ ...పిటిషనర్
మరియు
కొత్తసూర్యప్రకాష్ మరియు వగైరా ...రెస్పొండెంట్స్

R1. కొత్త సూర్య ప్రకాష్ S/o.వెంకటరావు, వయస్సు 50 సం.లు, హిందువు, కిరాణా వ్యాపారం, పల్లపు వీధి, జగ్గంపేట, కాకినాడ జిల్లా, పెద్దాపురం J.C.J.C.
R2. కుంచం హరనాథ్ గుప్త S/o.నూకరాజు, వయస్సు 50 సం.లు, హిందువు, వ్యాపారం, D.No.6-168/1, మెయిన్ రోడ్, జగ్గంపేట, కాకినాడ జిల్లా. పెద్దాపురం J.C.J.C.
R3. తోట అజయ్ కుమార్ S/o.శీనివాసరావు, వయస్సు 38 సం.లు, హిందువు, ఉద్యోగి, D.No.49-54-16/2, B.S లేఅవుట్, 1వ లైన్, సీతమ్మధార, విశాఖపట్నం, విశాఖపట్నం J.C.J.C.
R4. మాదిరెడ్డి రామ చక్రం S/o.చంద్రరావు, వయస్సు 36 సం.లు, హిందువు, వ్యాపారం, D.No.4-124, కట్టమూరు, పెద్దాపురం మండలం, కాకినాడ జిల్లా, పెద్దాపురం J.C.J.C.
R5. చెరకు శ్రీను S/o.తెలియదు, వయస్సు 45 సం.లు, హిందువు, పాల వ్యాపారం, చిన ఏలూరు, ప్రత్తిపాడు మండలం, కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు J.C.J.
R6. సలాది సునీత W/o.లేట్ దాసు, వయస్సు 45 సం.లు, హిందువు, గృహిణి, S.Cపేట, జగ్గంపేట, జగ్గంపేట మండలం, కాకినాడ జిల్లా. పెద్దాపురం జె.సి.జె.సి.
R7. ఆఫీసియల్ రిసీవర్, ఆఫీసియల్ రిసీవర్ కార్యాలయం, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ కోర్ట్ కాంపౌండ్, రాజమహేంద్రవరం, రాజమహేంద్రవరం J.C.J.C, E.G జిల్లా

పై నంబరు పిటిషన్ **ది03-12-2025** వ తేదీన పై కోర్టు నందు వాయిదా అయివుంది. పై పిటిషన్ నందు మీకు ఏదైనా ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టున **ది03-12-2025** ఉదయం **10-30 గంటల** నుండి మీరు స్వయంగా కానీ మీ న్యాయవాదితోగాని శ్రీ కోర్టు వారి ముందు హాజరు అయిమీ వాదనను తెలుపుకొనవలెను. లేని యెడల మీకు పరోక్షంగా శ్రీ కోర్టు వారు తీర్పు చెబుదురు.

(శ్రీ కోర్టువారి ఆర్డర్ ప్రకారం)
పెద్దాపురం **M.K.మొహియుద్దీన్**
ది.15-10-2025 అడ్వకేట్, పెద్దాపురం

ప్రకటన
మహారాజశ్రీ పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
I.P.No.12/2025

Between:-
నిమ్మల సీతామహాలక్ష్మి భర్త ఫణి, 38సం॥లు, గృహిణి, డోర్‌నెం.2-113, ఉప్పులూరు, ఉండిమండలం, ప॥గో॥జిల్లా.
మరియు
1. మద్దిపూడి వెంకట్రావు తండ్రి లేటు పెద్దరాజు, 59సం॥లు, వ్యవసాయం, డోర్‌నెం.3-6-8, మిరపకాయల వారి వీది, పెద్దాపురం, కాకినాడజిల్లా.
2. మద్దిపూడి రమ్య @ అంచె రమ్య భర్త జగదీష్, 28సం॥లు, గృహిణి, D/o. మద్దిపూడి వెంకట్రావు, డోర్‌నెం.3-6-8, మిరపకాయల వారి వీది, పెద్దాపురం, కాకినాడజిల్లా.
3. అంచె యాదార్ధ్ తండ్రి జగదీష్, 2సం॥లు మై॥సం॥రాలు తల్లి మద్దిపూడి @ అంచె రమ్య భర్త జగదీష్, 28సం॥లు, గృహిణి, డోర్‌నెం.3-6-8, మిరపకాయల వారి వీది, పెద్దాపురం, కాకినాడజిల్లా.
4. అఫీషియల్ రిసీవర్, రాజమహేంద్రవరం, తూ॥గో॥జిల్లా.

పిటీషనరు దాఖలు చేసిన ప్రకటన

పై నెంబరు పిటీషనులో 1వ రెస్పాండెంటును Insolvent గా డిక్లేర్ చేయమనిన్నీ, ది.7-7-2025 తేదీగల దస్తావేజు **నెం.2683/2025** గల 2,3 రెస్పాండెంట్లు పేరున 1వ రెస్పాండెంటు వ్రాయించి ఇచ్చిన దస్తవేజును Fradulent దస్తావేజుగా డిక్లేరు చేయమని కోరుచూ దాఖలు చేసిన పై నెంబరు పిటిషను పై ఎవరికైనా ఆక్షేపణలు అభ్యంతరాలు ఉన్నఎడల **ది.15-12-2025** తేదీన పై కోర్టువారి ఎదుట ఉదయం **గం॥10.30ని॥లకు** హాజరై తెలియపరుచు కోవలెను. లేనిఎడల ఎవరికి ఏవిధమైన ఆక్షేపణలు లేవని తీర్మానించడమగును.

సాదే నరసింహరావు
అడ్వకేట్, రామారావుపేట
పెద్దాపురం పెద్దాపురం
1-12-2025 సెల్.9885084194

ప్రకటన
మహారాజశ్రీ ప్రత్తిపాడు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 12/2023, M.P. 89/2018
O.P. 29/2011

Between:
M/s. శ్రీ ధనలక్ష్మి మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, కాకినాడ, ప్రొప్రయిటర్ బై ఇట్స్ జనరల్ మేనేజర్ & చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, శ్రీ పసుమర్తి వీర పైడన్న చెట్టి, S/o. అప్పారావు (లేటు) *...DHR*
మరియు
శ్రీ తటవర్తి అయ్యన్నదొర & 10 మంది ఇతరులు *...JDRs*

To:
1. తటవర్తి అయ్యన్నదొర, S/o. లేటు దేవి వెంకన్న దొర, 51 సం॥లు, డో.నెం. 2-6-3, రైల్వేస్టేషన్ రోడ్డు, అన్నవరం, శంఖవరం మండలం, ప్రస్తుతం కాకినాడ జిల్లా. *-1వ JDR*
2. తటవర్తి నరశింహ వరహాలు, S/o. లేటు దేవి వెంకన్న దొర, 39 సం॥లు, డో.నెం. 2-6-3, రైల్వేస్టేషన్ రోడ్డు, అన్నవరం, శంఖవరం మండలం, ప్రస్తుతం కాకినాడ జిల్లా. *-9వ JDR*
3. తటవర్తి చిట్టిబాబు, S/o. లేటు దేవి వెంకన్న దొర, 48 సం॥లు, డో.నెం. 2-6-3, రైల్వేస్టేషన్ రోడ్డు, అన్నవరం, శంఖవరం మండలం, ప్రస్తుతం కాకినాడ జిల్లా. *-10వ JDR*

పై నెంబరు E.P. 12/2023 లో JDR లు అయిన మీ ముగ్గురికి అనగా 1వ JDR, 9వ JDR, 10వ JDR లకు DHR గారు ఎన్నిమార్లు నోటీసు బేటాను కట్టినసూ మీ ముగ్గురు అందుకోకుండా తిప్పి పంపించివేయు చున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారంగా ఈ ప్రకటన మూలముగా మీ ముగ్గురికి తెలియజేయునది ఏమనగా, **ది. 08-12-2025వ తేదీన** మీరు ముగ్గురు న్యాయవాది కృతముగా గాని, స్వయముగా గాని, పై కోర్టు వారి ఎదుట **ఉదయం 10.30 నిమిషములకు** హాజరుగా ఉండవలయును. లేని యెడల మీ ముగ్గురిని ఎక్స్‌పార్టీ చేసి, మీ పరోక్షమున దావాను తీర్మానించెదరని తెలియజేయడమైనది.

కొత్తకోట సత్య సూర్యనారాయణ
అడ్వకేట్, పిఠాపురం
సెల్: 7013500599, 9059929277